సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM

11th Aug, 2019



## బోధనపై శ్రద్ధ

▶ మొదటి పేజీ తరువాయి

క్యాంపస్‌లో ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్ర పాఠశాలలు–సామూహిక విద్యా విభాగం, భారతీయ సాంకేతిక సంస్థ సంయుక్తంగా కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం నిర్వహించాయి. నీతి ఆయోగ్ మార్గదర్శకాల కార్యక్రమంలో భాగంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 జిల్లాల నుంచి విద్యాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. విద్యా బోధన, శిక్షణ రంగాల్లో మెలకువల్ని ఈ శిబిరంలో వివరించారు. రాష్ట్ర విద్యారంగంలో విశేష గుర్తింపు సాధించేందుకు రాష్ట్ర పాఠశాలలు–సామూహిక విద్యా విభాగం ఉమ్మడిగా కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాయి. ఆ విభాగం ప్రధాన కార్యదర్శి ప్రదీప్త కుమార్ మహాపాత్రో, ఐఐటీ రిజిస్ట్రార్ సుబోధ్ కుమార్, డీన్ ప్రొఫెసర్ స్వరూప్ కుమార్ మహాపాత్రోలు ముగింపు కార్యక్రమంలో ప్రసంగించారు.



# బోధనపై శ్రద్ధ




ప్రసంగిస్తున్న మంత్రి సమీర్ రంజన్ దాస్

- ఉపాధ్యాయ వర్గానికి విద్యా శాఖ మంత్రి ఆదేశాలు
- ముగిసిన కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్

భువనేశ్వర్:

విద్యాధికుల ఆవిష్కరణ కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తోంది. భారీగా నిధులు మంజూర వుతున్నాయి. ఈ సదుపాయాల్ని సద్వినియోగం చేసుకుని విద్యాబోధన పట్ల అనుబంధ అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర పాఠశాలలు–సామూహిక విద్యా విభాగం మంత్రి సమీర్ రంజన్ దాస్ పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను వినియోగించి విద్యారంగంలో అనుక్షణం జరుగుతున్న సంస్కరణలు వగైరా సమాచారం పట్ల అవగాహన పెంపొందించుకోవడం అనివార్యమని మంత్రి సూచించారు. విద్యా విభాగం అధికారుల సమర్థత పెంపుదల కోసం నిర్వహించిన 3 రోజుల కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో గురువారం మంత్రి సుధాం మరాండి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ)

- మిగతా 2వపేజీలో ▶